తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఆంధ్రప్రదేశ్




B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 | హైదరాబాద్ | సంపాదకులు బి. అనిల్ కుమార్ | బుధవారం 5, మార్చి 2025 | హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

## ఈవీఎం అయినా... బ్యాలెట్ అయినా గెలుపు కూటమిదే

- 9 నెలల్లో అధికారం, 9 నెలల్లో సంక్షేమం, అభివృద్ధి చేసి చూపించడం టీడీపీకే సాధ్యం
- ఈ విజయం ఒక చరిత్ర, ఇంతటి విజయాన్ని అందించిన గ్రాడ్యుయేట్లకు ధన్యవాదాలు
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని నిలిపే దమ్ము, ధైర్యం కూడా వైసీపీకి లేవు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సంబరాల్లో మంత్రి లోకేష్


వివరాలు 6లో..

# ఎపి మండలిలో పెద్దలెవరో?

- మూడింటిపై పీటముడి
- టీడీపీ సొంతగూటిలోనే అలజడి
- చాతుర్యం చూపనున్న చంద్రబాబు
- మిత్ర లాభానికే తొలి ప్రాధాన్యం
- జనసేన నుంచి నాగబాబుకు చాన్స్
- బీజేపీ నుంచి ఎవరికి దక్కేనో?
- మిగిలిన మూడు స్థానాల కోసం ఆందోళన
- పిఠాపురం స్థానం.. వర్మకు దక్కేనా?
- మరో రెండింటిలో మోపిదేవి, బాలినేని ఫిక్స్?
- తెలుగు తమ్ముళ్లలో పెద్దల సభ హైరానా



ఎడిటర్ డా॥అనిల్ కుమార్

ఏపీ అసెంబ్లీ లాబీలోనూ..పార్టీ పెద్దల అంతర్గత మందిరాల్లో రహస్య మంతనాలతో ఆశావహులు తపించిపోతున్నారు. ఎమ్మెల్సీ వరంంతోనే టీడీపీ నేత వర్మ పిఠాపురం అసెంబ్లీ సీటను పవన్ కళ్యాణ్ కోసం త్యాగం చేశారు. ఈ స్థితిలో ఎట్టి పరిస్థితిలోనూ వర్మకు ఎమ్మెల్సీ యోగం కల్పించాలని టీడీపీ అధినేత నిర్ణయానికి వచ్చారు. ఇక మూడు స్థానాల్లో ఒకటి వర్మకు ఇస్తే.. మిగిలిన రెండు స్థానాల కోసం తెలుగు తమ్ముళు ్లు.. అటు లోకేష్ ను, ఇటు అధినేతను ప్రసన్నం చేసుకునేందుకు పడుతున్న తిప్పలు అన్నీ ఇన్నీ కావు.

వివరాలు 2లో..

## లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాలను సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ





## నవరత్న హొదాను సాధించడం అభినందనీయం

- రైల్వేస్ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్

అక్షర విజేత, విశాఖపట్నం

ఇండియన్ రైల్వేస్ ఫైనాన్స్ కమిటీ, ఐ.ఆర్.సి.టీ.సి. సంస్థలు 2025వ సంవత్సరం నవరత్న హొదాను సాధించడం అభినందనీయమని రైల్వేస్ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ అన్నారు. గత 2014-2024 సంవత్సరాల మధ్య భారత రైల్వే శాఖకు చెందిన ఐదు అనుబంధ సంస్థలు ఈ నవరత్న హొదాను పొందాయని, 2025వ సంవత్సరంలో ఇండియన్ రైల్వేస్ ఫైనాన్స్ కమిటీ, ఐ.ఆర్.సి.టీ.సి. సంస్థలు నవరత్న హొదాను సాధించడం గర్వించదగ్గ అంశమని, డాక్టర్ సీఎం రమేష్ తెలిపారు.

-మిగతా 2లో

## అసలు మీ దిశకు చట్టబద్ధత ఉందా

- వైసీపీని దులిపేసిన హొంమంత్రి అనిత



అక్షర విజేత, వెలగపూడి :

ఏపీ శాసనమండలిలో దిశాచట్టం, దిశా యాప్ పై అధికార ప్రతిపక్ష నేతల మధ్య మాటలు యుద్ధం జరిగింది. ఈసందర్భంగా హొంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ గత (వైసీపీ ప్రభుత్వం హాయాంలో) ఐదు సంవత్సరాల్లో దిశా యాప్‌ను మగవారితో కూడా బలవంతంగా ఫోన్ లో ఎక్కించారని.. దిశా చట్టమంటూ చట్టబద్ధతలేని ఓ చట్టాన్ని తెచ్చారని తీవ్రస్థాయిలో విమర్శించారు. వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ.. దిశా యాప్ ద్వారా ఎన్ని కేసులు నమోదయ్యాయో ఒకసారి

-మిగతా 2లో

## ప్రముఖ గాయని ఆత్మహత్యాయత్నం


వివరాలు 2లో..

## ఉత్తరాదిలో త్రిభాషా విధానం అమలవుతుందా?

- తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్

వివరాలు 2లో..



# నవరత్న హెూదాను సాధించడం అభినందనీయం

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పలు రైల్వే స్టేషన్లను 'అమృత్ భారత్' పథకం కింద అభివృద్ధి చేపట్టి, రైల్వే స్టేషన్ల రూపురేఖలు పూర్తిగా మార్చి, అత్యాధునిక హంగులతో కొత్తగా తీర్చిదిద్దుతున్నదనే విషయం తెలిసిందేనని, దేశంలో బుల్లెట్ ట్రైన్ కూడా త్వరలో పట్టాలెక్కుతుందని, భారతీయ రైల్వే సంస్థ గణనీయమైన పురోగతి సాధిస్తుందని ఎంపీ అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన ఐ.ఆర్.సి.టీ.సి. వంటి సంస్థల వార్షిక టర్నోవర్ ను వేల కోట్లకు తీసుకువెళ్లిన ఘనత, భారతీయ రైల్వే వ్యవస్థను బలోపేతం చేశారనడానికి ఈ నవరత్న హెూదా నిదర్శనమని రమేష్ అన్నారు.నవరత్న హెూదాను సాధించడం ద్వారా రైల్వే అనుబంధ సంస్థలు బలోపేతం కావడమేగాక, దేశవ్యాప్తంగా రైల్వే ప్రయాణీకులకు ఉపయోగపడేలా వేగవంతమైన నిర్ణయాలను తీసుకోవడం, ఆర్థికపరమైన స్వయం ప్రతిపత్తి ఈ సంస్థలకు లభిస్తాయని రమేష్ తెలిపారు. భారతీయ రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు, రైల్వే శాఖ అనుబంధ సంస్థల అధికారులకు, ఉద్యోగులకు ఈ సందర్భంగా సీఎం రమేష్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# అసలు మీ దిశకు చట్టబద్ధత ఉందా

లెక్కలు చూసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దిశా పోలీస్ స్టేషన్‌లను వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దిశా చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపామన్నారు. దిశా యాప్ ఇప్పుడు ప్రభుత్వం వాడకపోతే దాని స్థానంలో కొత్త యాప్‌ని తీసుకొస్తున్నారా అని వరుదు కళ్యాణి ప్రశ్నించారు.

**శక్తి పేరుతో కొత్త యాప్ తెస్తున్నాం ..**

దీనికి సమాధానం చెప్పిన అనిత దిశా యాప్ ద్వారా ఎంతమందికి రక్షణ కలిగిందో విపక్ష సభ్యులు చెప్పాలని డిమాండ్ చేశారు. అసలు దిశా చట్టానికి చట్టబద్ధత ఉందా.. లేదా.. అనేది విపక్ష సభ్యులు చెప్పాలన్నారు. లేని చట్టాన్ని తీసుకొచ్చి మేం ఏదో చేశామని గొప్పలు చెప్పుకోవడం వైసీపీకి అలవాటుగా మారిందంటూ మండిపడ్డారు.. దిశా యాప్ స్థానంలో శక్తి యాప్ తీసుకొస్తున్నామని హెూంమంత్రి అనిత సభకు తెలిపారు. మహిళా దినోత్సవం రోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ యాప్‌ను ప్రారంభిస్తున్నట్టు హెూంమంత్రి తెలిపారు.

# నాకు ఒక్క అవకాశం ఇవ్వండి. నెలరోజులలో డబ్బులు చెల్లిస్తాను.



అక్షర విజేత దాచేపల్లి

ఆన్ లైన్ బెట్టింగులతో మోసపోయాను. నా కుటుంబం, పిల్లలు రెండు రోజులుగా ఏమీ తినలేదు.కలెక్టర్, దాచేపల్లి కమిషనర్ నన్ను క్షమించండి. నా తల్లిదండ్రులను బతిమిలాడైనా డబ్బులు తీసుకొస్తాను.పెన్షన్ డబ్బులతో పరారైన దాచేపల్లి సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ లక్ష్మీప్రసాద్ సెల్ఫీ వీడియో.

# ఉభయగోదావరి జిల్లా పట్టభద్రుల అభ్యర్థి రాజశేఖర్‌ని గెలిపించినందుకు పేరుపేరు నా ధన్యవాదాలు

అక్షరవిజేత., చింతలపూడి



ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి పార్టీలు బలపరిచిన అభ్యర్థి శ్రీ పేరాబత్తుల రాజశేఖరం ఖరారు అయిన నాటినుండి ఒక ప్రణాళిక బద్ధంగా ప్రతినిత్యం మండలాల వారీగా బృంద సమావేశాలు, వాట్సాప్ కాన్ఫరెన్స్ లు నిర్వహించి ఎక్కువ మంది ఓటర్లను చేర్చడంలోనూ, వారందరినీ ఓటింగ్ ప్రక్రియలో భాగస్వాములు చేసే క్రమంలో మరియు భారీ విజయం సాధించడానికి సహకరించిన జిల్లా టిడిపి అధ్యక్షులు రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు దొన్ను దొర , పారెపల్లి రామారావు తెలుగుదేశం, జనసేన, భారతీయజనతా పార్టీ ల మండల అధ్యక్షుల కు, కార్యదర్శులకు నాయకులకు, కార్యకర్తలకు, సానుభూతిపరులకు బూత్ ఇంచార్జ్ లకు, బాట్ క్యాంపైనర్లకు పేరు పేరు నా అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను,వారి సలహాలు, సూచనలు అందించిన మాజీ శాసన సభ్యులు ఘంటా మురళి రామకృష్ణ ,మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ కారటం రాంబాబు , జిల్లా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ విక్రమ్ కిషోర్ , నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఏ ఎం సి చైర్మన్ శ్రీ జగ్గవరపు ముత్తారెడ్డి ,నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ శ్రీ మేక ఈశ్వరయ్య నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల వ్యూహ కర్తలు రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి శ్రీ దాసరి చంద్ర శేషు సూర్య విద్యా సంస్థల అధినేత సూర్య శ్రీనివాసరావు ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు.రాజశేఖర్ గారి విజయాన్ని కాంక్షిస్తూ సుదూర ప్రాంతాల నుంచి సమయాన్ని వెచ్చించి ఓటు వేసిన గ్రాడ్యుయేట్స్ కు, ఉద్యోగ, ఉపాధ్యాయ,సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేస్తున్నాను.మీ అందరి సహాయ, సహకారాలు నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటును మునుముందు ఇదేవిధంగా అందిస్తారని ఆకాంక్షిస్తూనాను

# ఎపి మండలిలో పెద్దలెవరో?

**జనసేన ఖుషీ.. ఖుషీ**

ఎమ్మెల్యే కోటాలో జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని అంగీకారం కుదిరింది. ఇంతకుముందే నాగబాబుకు మంత్రివర్గంలో బెర్త్ కన్ఫర్మ్ అయింది. కానీ ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం ఆయన మంత్రిగా ప్రమాణం చేయించాలని కూటమి పెద్దలు నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల నగారా మోగినంతనే అభ్యర్థుల ఎంపిక ఊపందుకోగా.. అసెంబ్లీలోని సీఎం చాంబర్‌లో చంద్రబాబు, పవన్ సోమవారం భేటీ అయ్యారు. ఈ భేటీలో నాగబాబు అభ్యర్థిత్వం ఖరారు చేసినట్టు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం మండలిలో జనసేన తరపున పిడుగు హరిప్రసాద్ ఎమ్మెల్సీగా ఉన్నారు. అదే సామాజిక వర్గానికి చెందిన నాగబాబును ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక చేశారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో పాటు కందుల దుర్గేష్ మంత్రి వర్గంలో ఉన్నారు. ఇక నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని ఇప్పటికే ప్రకటించడంతో మూడో మంత్రి పదవి కూడా జనసేనలో అదే సామాజిక వర్గానికి దక్కనుంది.

**కమల ధీరుడెవరో?**

బీజేపీకి ఒక ఎమ్మెల్సీ పదవి ఖాయం అనేది తెలుస్తోంది. ఈ సీటు ఎవరికి దక్కుతుందనే విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ ఒక్క పోస్ట్ కోసం గోదావరి జిల్లాల నేతలు, రాయలసీమ బీజేపీ సీనియర్లు పోటీలో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. బీజేపీ పెద్దలు మాత్రం ఉత్తరాంధ్రకు, అదీ బీసీలకే ఈ పదవి ఇవ్వాలని అనుకుంటున్నట్టు సమాచారం.



కాగా, రాయలసీమలోనూ పార్టీ బలోపేతం కావాలంటే.. ఈ ప్రాంత బీజేపీ నేతలకు ఎమ్మెల్సీ సీటు ఇవ్వాలని సీమ నేతలు పట్టుబడుతున్నారు. ఈ స్థితిలో బీజేపీకి దక్కే సీటు ఉత్తరాంధ్ర నేతలకా? రాయలసీమ వారికా? నడుమ కోస్తా లీడర్లకా? అనేది ఉత్కంఠగా మారింది.

**టీడీపీలో అంతర్మథనం**

ఈ అయిదు సీట్లల్లో మూడింటిలో ఒకటి ఫిఠాపురం వర్మకు దక్కితే.. మిగిలిన రెండు స్థానాల కోసం టీడీపీ ఆశావహుల జాబితా పెద్ద జాబితా ఉంది. ఎన్నికల పొత్తులో భాగంగా సీట్లు దక్కని వారంతా ఎమ్మెల్సీ అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. వీరిలో మాజీ మంత్రులూ ఉన్నారు. చంద్రబాబు, లోకేష్ ను ప్రసన్నం చేసుకోడానికి ఎవరికి వారే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధానంగా మాజీ మంత్రి దేవినేని ఉమా, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కోసం వారి అనుచరులు ముమ్మర యత్నాలు చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఆశిస్తున్న పలువురు నేతలు అసెంబ్లీలో చక్కర్లు కొడుతున్నారు. మరో వైపు మాజీ మంత్రులు కేఎస్ జవహర్, పీతల సుజాత, కేఈ ప్రభాకర్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, విశాఖకు చెందిన మహ్మద్ నజీర్ అసెంబ్లీలో దర్శనం ఇచ్చారు. దువ్వారపు రామారావుకు మళ్లీ అవకాశం కల్పించాల్సిందిగా ముఖ్యమంత్రిని కోరాలని విశాఖ జిల్లాకు చెందిన ఎమ్మె ల్యేలు సోమవారం రాత్రి సమావేశమై నిర్ణయించారు. శాసనసభ ఎన్నికల్లో పొత్తులతో పోటీ చేసే అవకాశం కోల్పోయిన వారంతా ఎమ్మెల్సీ కోసం పోటీపడుతున్నారు.

**కృష్ణా జిల్లా నేతలకు కష్టకాలం..**

టీడీపీకి మిగిలిన మూడు స్థానాల్లో పిఠాపురం వర్మకు కేటాయిస్తే.. మరో స్థానం కోసం మోపిదేవి వెంకట రమణ విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన రాజ్యసభ్యకు రాజీనామా చేసి మరీ వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు గట్టి షాక్ ఇచ్చారు. మళ్లీ రాజ్యసభకు వెళ్లేది లేదని ఇస్తే గిస్తే ఎమ్మెల్సీ ఇవ్వండని ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబుకు మొర పెట్టుకున్నారని సమాచారం. ఇక ప్రకాశం జిల్లా నేత బాలిరెడ్డి శ్రీనివాస రెడ్డి సైతం ఎమ్మెల్సీ సహా మంత్రి బెర్త్ కోసం పెద్ద యజ్ఞమే చేసినట్టు సమాచారం. ఆయన కోసమే ఓ ఎమ్మెల్సీ తన పదవిని త్యాగం చేశారని పొలిటికల్ కబుర్లు హల్ చల్ చేస్తున్నాయి. ఇదే జరిగితే.. మిగిలిన రెండు సీట్లో%ొ% వైసీపీ నుంచి వచ్చిన నేతలకు ప్రసాదిస్తే.. ఎమ్మెల్సీ సీటుపై గంపెడు ఆశలు పెట్టుకున్న టీడీపీ తమ్ముళ్లు మరో సారి త్యాగరాజుల పాత్ర పోషించక తప్పదు.

**అంతర్గత కుమ్ములాటలే..**

ఇటు బుద్ధ వెంకన్నకు, అటు దేవినేని ఉమకు ఎవరికి సీటు ఇచ్చినా.. కృష్ణాజిల్లా టీడీపీలో అంతర్గత కుమ్ములాట తారా స్థాయికి చేరటం ఖాయం. సీనియర్ నాయకుడు , మాజీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రిని కాదని.. మాజీ ఎమ్మెల్సీకి పట్టం కడితే.. కృష్ణాజిల్లాలో టీడీపీకి మరో దెబ్బ ఖాయమని ఇప్పటికే ఇంటిలిజెన్స్ రిపోర్టులు పార్టీ అధినేతకు అందినట్టు సమాచారం. ఏది ఏమైనా రేపు ఢిల్లీలో బీజేపీ పెద్దలతో చర్చించిన మీదటే ఏపీ ఎమ్మెల్సీ సీట్లను టీడీపీ అధినేత ఖరారు చేస్తారు. రాజ్యసభ సీటును తాము త్యాగం చేస్తామని, అసెంబ్లీ ఎమ్మెల్సీ సీటును తమకు వదలాలని టీడీపీ ఛీఫ్ కోరే అవకాశం ఉంది. ఏది ఏమైనా.. కూటమిలో మిత్రులను ఓదార్చి సముదాయించగలిగే సత్తా ఉన్నా చంద్రబాబు నాయుడు తన సొంత గూటి పక్షులను ఏరీతిలో ఊరడిస్తారో? వేచి చూడాల్సిందే.

# ఆర్టీసీ బస్సు బోల్తా.. పదిమందికి తీవ్రగాయాలు..



అక్షర విజేత,నంద్యాల బ్యూరో

నంద్యాల జిల్లాలో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి లోయలోకి పడిపోయిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. సీఐ రమేష్ తెలిపిన వివరాల మేరకు%ొ% బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని కొలిమిగుండ్ల మండలం కల్వటాల సమీపంలో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన లోయలోకి దూసుకెళ్లి బోల్తా పడింది.ఈప్రమాదంలో పది మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరందరినీ సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జమ్మల మడుగు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు తాడిపత్రికి వెళుతుండగా ఈ సంఘటన జరిగింది. సీఐ రమేష్ సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. ఆర్టీసీ బస్సులో సుమారు 25మంది ప్రయాణికులున్నారు. ప్రయాణికులను మరొక బస్సు ద్వారా ఆయా ప్రాంతాలకు తరలించారు.

**ట్రాక్టర్, మరో వాహనం ఢీకొని ఒకరు మృతి**

కర్నూలు జిల్లా (డోన్) : డోన్ పట్టణ సమీపంలో జగనన్న కాలనీ దగ్గర ఇవాళ ఉదయం ట్రాక్టరు, మరో ఢీకొని ట్రాక్టర్ హమాలి మృతి చెందారు. ఈ ప్రమాద ఘటనకు సంబంధించి మృతుని వివరాలు తెలియాల్సి ఉంది.

**ఆర్టీసీ బస్సు బోల్తా ఘటనపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అరా**

నంద్యాల బ్యూరో : నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలోని కల్వటాల దగ్గర ఆర్టీసీ బస్సు బోల్తా పడిన సంఘటనలో మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన అధికారులను ఆదేశించారు. గాయాలపాలైన 20మంది క్షతగాత్రుల అరోగ్య పరిస్థితి పర్యవేక్షణపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. క్షతగాత్రులకు బనగానపల్లె, అవుకు, కొలిమిగుండ్ల ఆస్పత్రుల్లో మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను అధికారులను ఆదేశించారు.

# ఉత్తరాదిలో త్రిభాషా విధానం అమలవుతుందా?

అక్షర విజేత,చెన్నై :

దక్షిణాది రాష్ట్రాల్లోనే త్రిభాషా విధానం అమల్లో ఉంది. మరి ఉత్తరాది రాష్ట్రాల్లో త్రిభాషా విధానం అమలవుతుందా? అని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ కేంద్రాన్ని ప్రశ్నించారు. ఈమేరకు ఆయన గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'దక్షిణ భారతీయులు హిందీ నేర్చుకునేలా దక్షిణ భారత హిందీ ప్రచార సభ (విద్యా సంస్థలు) ఏర్పాటు చేసి ఒక శతాబ్దం గడిచింది. ఇన్ని సంవత్సరాలలో ఉత్తర భారతదేశంలో ఎన్ని ఉత్తర భారత తమిళ ప్రచార సభలు స్థాపించబడ్డాయి? నిజానికి ఉత్తర భారతీయులు తమిళం లేదా ఏదైనా దక్షిణ భారతీయ భాషను సంరక్షించడానికి నేర్చుకోవాలని మేము ఎప్పుడూ డిమాండ్ చేయలేదు. మరి అలాంటిది.. మామీద త్రిభాషా విధానంతో హిందీ భాషను ఎందుకు బలవంతంగా రుద్దుతున్నారు? హిందీని రుద్దడం ఆపమనే మేము కోరేది. బిజెపి పాలిత రాష్ట్రాలు మూడు భాషల్ని లేదా.. 30 భాషల్ని బోధించాలనుకుంటే.. వాటికి అనుమతించండి. కానీ తమిళనాడుని మాత్రం వదిలేయండి' అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# ప్రముఖ గాయని ఆత్మహత్యాయత్నం..

అక్షర విజేత, హైదరాబాద్:

ప్రముఖ గాయని కల్పన ఆత్మహత్యాయత్నం చేశారు. నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సమాచారం. హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో ఆమె చికిత్స పొందుతున్నారు. ఆత్మహత్యాయత్నానికి కారణం మాత్రం ఇంకా తెలియరాలేదు. ఆమె నిజాంపేటలోని వర్టెక్స్ ప్రీ వీలేజ్ గేటెడ్ కమ్యూనిటీలో నివసిస్తున్నారు. రెండు రోజులుగా వారి ఇంటి గేట్లు తెరుచుకోకపోవడంతో అనుమానం వచ్చిన సెక్యూరిటీ, అసోసియేషన్‌కు సమాచారం అందించారు. అసోసియేషన్ సభ్యులు ఆమెతో మాట్లాడేందుకు ఫోన్ చేశారు. అయినా కల్పన స్పందించలేదు. దీంతో, ఆమె భర్తకు కాల్ చేసి విషయం తెలియజేశారు. ఆయన కూడా కల్పనతో మాట్లాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అసోసియేషన్ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇంటికి చేరుకున్న పెట్రోలింగ్ పోలీసులు తలుపులు పగులకొట్టారు. ఇంట్లో కల్పన అచేతన స్థితిలో ఉండటంతో సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కల్పన భర్త చెన్నై నుంచి బయలుదేరినట్టు సమాచారం. ప్రస్తుతం కల్పనకు వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# సెబీ మాజీ చీఫ్‌కు ఊరట..



అక్షర విజేత, హైదరాబాద్:

స్టాక్ మార్కెట్ మోసాల కేసులో సెబీ మాజీ చైర్‌పర్సన్ మాధవి పురి బుచ్‌కు భారీ ఊరట లభించింది. మాధవి, మరో ఐదుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్న ముంబై ప్రత్యేక కోర్టు ఆదేశాలపై బాంబే హైకోర్టు స్టే విధించింది. స్టాక్ మార్కెట్ మోసాలు, నియంత్రణ సంబంధిత ఉల్లంఘనల ఆరోపణలపై మాధవి పురి బుచ్, మరో ఐదుగురిపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని ఏసీబీని ముంబై ప్రత్యేక కోర్టు శనివారం ఆదేశించించిన విషయం తెలిసిందే. దీనిపై మాధవి, హెూల్ టైమ్ సభ్యులు అశ్వని భాటియా, అనంత్ నారాయణ్ జి, కమలేష్ చంద్ర వర్ష్నే, బీఎస్ఈ చైర్మన్ ప్రమోద్ అగర్వాల్, సీఈవో సుందరరామన్ రామమూర్తిలు హైకోర్టులో వ్యక్తిగతంగా పిటిషన్లు దాఖలు చేశారు. వీరు దాఖలు చేసిన పిటిషన్లను బాంబే హైకోర్టు అత్యవసర విచారణకు స్వీకరించింది. ఈ పిటిషన్లపై ఇవాళ విచారణ జరిపింది. ఈ నేపథ్యంలో ప్రత్యేక కోర్టు ఉత్తర్వులను బాంబే హైకోర్టు నిలిపివేసింది.

# పలు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం





**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :**

కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై రామనాయుడుపల్లి మరియు భీమవరం గ్రామాలలో రైతులకు , మండల వ్యవసాయ అధికారి ఎస్ రామ మోహన్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడమైంది. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం, నెల్లూరు కార్యాలయం నుండి సహాయ వ్యవసాయ సంచాలకులు సి. మారుతి దేవి, జి. లక్ష్మీ మాధవి రైతులకు కోత అనంతరం పోషక ఆహార ధాన్యాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, జొన్న, మొక్క జొన్న, సజ్జ పంట ఉత్పత్తులు నుండి చిరు తిండ్ల తయారీ గురించి వివరించటం జరిగింది. పోషక ఆహార ధాన్యాల శుద్ధి యంత్రాల గురించి అవగాహన కల్పించటం జరిగింది. ముఖ్యంగా మహిళా సహాయక సంఘాల ద్వారా పోషక ఆహార ఉత్పత్తులను విలువ ఉత్పతులగా తయారు చేసుకొని ఆర్ధిక సుస్థిరతను పొందగలరని తెలపటం జరిగింది. కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు శాస్త్రవేత్త డా. కె. కిరణ్ కుమార్ రెడ్డి జీవ నియంత్రణ పద్ధతులు, జీవన ఎరువుల వాడకం గురించి వివరించటం జరిగింది. తదుపరి క్షేత్ర సందర్శన గావించి రైతులకు పలు సూచనలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయల కులు పి. మల్లిక,బి.ప్రవీణ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**అక్షర విజేత పశ్చిమగోదావరి, జిల్లా బ్యూరో ( తాడేపల్లిగూడెం)**

మోటార్ వాహన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆంధ్రప్రదేశ్ హార్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో స్థానిక హౌసింగ్ బోర్డ్ కూడలి వద్ద ధర్నా చేశారు. ధర్నాను ఉద్దేశించి ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ విచ్చలవిడి చలానాలతో డ్రైవర్లను వేధిస్తున్న జీవో నెంబర్ 2131 రద్దు చేయాలని, వాహన మిత్ర పథకం కింద 15 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జి ఆర్ ఎస్ 124 (ఈ) నోటిఫికేషన్ 8 9 4 నోటిఫికేషన్ డ్రైవర్లకు ప్రజలేకుండా చేసిన 2023 నూతన మోటార్ యాక్ట చట్టం 106 (1)(2)ను రద్దు చేయాలని, టాటా ఏస్, మ్యాజిక్ వ్యాన్లు, కార్లు జీపులు పై భారీగా పెంచిన టాక్స్ , థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, గ్రీన్ టాక్స్, లేబర్ టా, టోల్ టాక్స్ ను 30% తగ్గించాలని డ్రైవర్ల పిల్లలకు ఉద్యోగానికి ఇవ్వాలని కోరారు. కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ పింఛన్ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో యూనియన్ ఆర్గనైజింగ్ కే లక్ష్మీనారాయణ, మున్సిపల్ వర్కర్ స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈ ఆదినారాయణ, సిడబ్ల్యుసి వర్కర్స్ యూనియన్ నాయకులు తాడేపల్లి వెంకటేష్, అనుబంధం మినీ ట్రక్ డైవర్షన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కర్రీ సత్యనారాయణ, కార్యదర్శి తాడేపల్లి అప్పలరాజు కార్మికులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ శివప్రసాద్ వినతిపత్రం అందజేశారు.



# విజ్ఞానాన్ని సమాజ శ్రేయస్సుకే ఉపయోగించండి

**ధూళిపాళ్ల నరేంద్ర కుమార్,పొన్నూరు శాసనసభ్యులు**

**టాంజానియా శాస్త్ర వేత్త ఆచార్య ఎస్‌బి నంబూరికి ప్రశంసాపత్రం అందజేత**



**అక్షర విజేత మంగళగిరి....!**

నాగార్జునయూనివర్సిటీ నేటి విద్యార్థులు విజ్ఞాన శాస్త్రాన్ని , సాంకేతికతను సమాజ శ్రేయస్సుకే వినియోగించాలని,దుర్వినియోగం చేయొద్దని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరుగుతున్న రసాయన శాస్త్ర విభాగ జాతీయ సదస్సు ముగింపు సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వ విద్యాలయంలో విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తూ విజ్ఞానవంతులుగా, పరిశోధనలు గావించుతూ శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు.గతం కంటే ఇప్పుడు విజ్ఞాన శాస్త్రం ఎంతో అభివృద్ధి చెందిందని విద్యార్థులు విజ్ఞాన శాస్త్ర పరిజ్ఞానం సాంకేతికత తో పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు.టామ్ జానియా నుండి వచ్చి కీలక ఉపన్యాసం అందించిన ఆచార్య ఎస్ బి నంబూరి ని ధూళిపాళ్ల ప్రశంసించారు.ఆచార్య నంబూరి శాస్త్రీయ పరిశోధనలను,కృషిని ఆయన అభినందించారు.విజ్ఞాన వంతులైన శాస్త్ర వేత్తలను ఇలాంటి సదస్సులకు ఆహ్వానించిన సదస్సు సంచాలకులు ఆచార్య ఎమ్ సుబ్బారావు ని అభినందించారు.భవిష్యత్తు లో మరిన్ని సదస్సులు విద్యార్థులకు ఉపయోగపడేలా నిర్వహించాలని తెలిపారు.ఈ సదస్సులో విశ్వవిద్యాలయ తాత్కాలిక ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధర రావు, రెక్టార్ ఆచార్య రత్న షీలా మణి, రిజిస్ట్రార్ జి సింహాచలం, పాల్గొని శాసన సభ్యుల చేతుల మీదుగా సదస్సు ధ్రువీకరణ పత్రాలను అభ్యర్థులకు అందించారు. .రెండవరోజు కృష్ణా యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య ఎమ్ వి బసవేశ్వర రావు గౌరవ అతిథిగా పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన ఆలోచనలతో ఆచార్యుల శిక్షణలో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.ఈ సదస్సుకు ఆచార్య ఎమ్ సుబ్బారావు సంచాలకులుగా వ్యవహరించగా ఆచార్య డి రామ్ చంద్రన్ కన్వీనర్ గా వ్యవహరించారు.ఈ సదస్సులో ఆచార్య వి వెంకటేశ్వర్లు, ఆచార్య పి బ్రహ్మాజీ,అధ్యాపకులు బాలమురళి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వర్క్ షాపులో ఆత్మకూరు జడ్పీటీసీ



**అక్షరవిజేత ఆత్మకూరు :**

కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఢిల్లిలో నిర్వహించిన వర్క్ రెండు రోజుల వర్క్ షాపులో ఆత్మకూరు జడ్పీటీసీ సభ్యులు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున జిల్లా నుండి జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ఆత్మకూరు జడ్పీటీసీ పెమ్మసాని ప్రసన్న లక్ష్మిని వర్క్ షాపుకు ఎంపిక చేసి ఢిల్లీకి పంపించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థలో మహిళా సాధికారత, మహిళా భాగస్వామ్యం, మహిళా సహకారం, మహిళ హక్కులు తదితర అంశాలపై అవగాహన, చర్చించేందుకు ఈ వేదికలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.

# మంగళగిరి నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ

## మూడు రోడ్ల అభివృద్ధికి రూ.9.86 కోట్ల నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

**అక్షర విజేత మంగళగిరి....!**

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి నియోజకవర్గంలోని 3 రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు రూ. 9.86 కోట్లు మంజూరయ్యాయి. ఈ క్రమంలో త్వరలో పనులు మొదలుపెట్టనున్నారు. దుగ్గిరాల–కొల్లిపర్ర, ఉండవల్లి–యర్రబాలెం వయా పెనుమాక రోడ్డు, దుగ్గిరాల–పెదపాలెం రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం రూ. 9 కోట్ల 86 లక్షల నిధులు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కింద విడుదల చేసింది. గుంటూరు జిల్లాలోని దుగ్గిరాల–కొల్లిపర్ర మధ్య 4 కి.మీ రోడ్డు అభివృద్ధికి రూ. 2.86 కోట్లు కెటాయించడం జరిగింది. అదే విధంగా ఉండవల్లి–యర్రబాలెం వయా పెనుమాక రోడ్డుకు సంబంధించి 6.45 కి.మీ రోడ్డు అభివృద్ధికి రూ. 5 కోట్లు, దుగ్గిరాల–పెదపాలెం మధ్య 3 నుంచి 6.2 కి.మీ రోడ్డు అభివృద్ధికి 2 కోట్లు కెటాయించడం జరిగింది. ఈ నిధుల విడుదలతో మంగళగిరి నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి శరవేగంగా జరగనుంది. మంత్రి నారా లోకేష్ చొరవతో ఇప్పటికే నియోకవర్గంలోని రోడ్లపై గుంతలు పూడ్చి ప్రయాణికుల కష్టలు తీర్చారు. తాజా నిధుల విడుదలతో ఆయా గ్రామాల మధ్య రోడ్ల అభివృద్ధి జరగనుంది. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధిపై గత వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. నిధుల కొరత పేరిట రోడ్ల వైపు కన్నెత్తి చూడకపోగా, రోడ్లు, భవనాల శాఖకు చెందిన స్థిరాస్తులను సైతం తాకట్టు పెట్టింది. అలాగే రోడ్ల సమస్యపై ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి ప్రజలు, ప్రజా సంఘాలు అనేకమార్లు తీసుకువెళ్లినప్పటికీ ఫలితం దక్కలేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి కార్యచరణ మొదలు పెట్టింది.

# సంప్రదాయబద్ధంగా పుత్ర గణపతి వ్రత పూజలు



**అక్షరవిజేతభీమవరం :**

భీమవరం మెంటేవారి తోట లోని శ్రీబాలత్రిపుర సుందరి దేవి అమ్మవారి దేవస్థానంలో సంప్రదాయ బద్దంగా పుత్ర గణపతి వ్రత పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో కొత్తూరి వెంకటేశ్వరావు, శివరంజని దంపతులచే ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ మట్టి గణపతి విగ్రహానికి కుంకుమ పూజలు వేద మంత్రాలతో హోమాలు నిర్వహించారు. అనంతరం అలయ ప్రాంగణంలో వ్రత పుస్తకాలు, 108 బొబ్బట్లు, కుడుములు, గరిక పూజ చేసి అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# అడవి జంతువుల వలన నష్టపోతున్న రైతన్నలు



**అక్షర విజేత, కుప్పం**

కుప్పం పట్టణంలోని అటవీ పరిసర ప్రాంతాలలో గల రైతులు నష్టపోతున్నట్టు ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అటవీ ప్రాంత సమీప వ్యవసాయ పొలాలపై తరచూ అటవీ మృగాలు దాడులు చేస్తున్నాయని, వీటి వల్ల పంట నష్టం వాటిల్లి, రైతులు నష్టపోతున్నట్టు తెలిపారు. మంగళవారం ఆయన అటవీ శాఖ అధికారులతో కంగుంది గ్రామంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రైతన్నల కష్టాలను రైతు గ్రామాలలోని రైతుల పంట భూములపై అటవీ మృగాల దాడులను నివారించడానికి చర్యలు చేపట్టాలని అటవీశాఖ అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా అటవీ శాఖ అధికారి భరణి, సంబంధిత అధికారులు, స్థానిక టిడిపి నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సహనానికి ప్రతిరూపం మహిళా...

**భారతీయ సంస్కృతిలో మహిళలకు గొప్ప స్థానం..కల్పన...**




**అక్షరవిజేత,భీమవరం :**

సహనానికి ప్రతిరూపం మహిళా అని, భూదేవి అంతా ఓర్పు మహిళకే ఉంటుందని ఆలిండియా వెల్ఫర్ అసోసియేషన్ బిసి మహిళ జిల్లా అధ్యక్షురాలు సూరిశెట్టి కల్పన అన్నారు. శ్రీవిజ్ఞాన వేదిక అధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా భీమవరం వివిఎస్ కే కళాశాలల్లో విద్యార్థులకు పోటీలు, ర్యాలీ, మహిళ సాధికారతపై అవగాహన సదస్సు నిర్వహించారు. కల్పన మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో మహిళలకు ఎంతో గొప్ప స్థానం ఉందని, మహిళా దినోత్సవం స్ఫూర్తిని ప్రతీరోజు కొనసాగించాలని అన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ కార్యదర్శి గంధం శ్రీదేవి, అధ్యాపరాలు నాచు శ్రీవల్లి, ప్రిన్సిపాల్ వైవి ఎల్ఎన్ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ భవానీ మాట్లాడుతూ భిన్నరూపాలలో మన మధ్య ఉన్న స్త్రీమూర్తి సేవలు వెల కట్టలేనివని, మహిళామణి లేని ఇల్లు దీపం లేని కోవెల వంటిదన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని, స్త్రీలను గౌరవించే చోట శాంతి సౌభాగ్యాలు విలసిల్లుతాయని అన్నారు. అనంతరం మహిళ సాధికారత తోనే దేశ ప్రగతి అనే అంశంపై దిబెట్ నిర్వహించి గంగనమ్మ దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఎండి షేహానాజ్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భీమవరంలో అడుగు పుంగనూరు గిత్త దూడ...

**పుంగనూరు ఆవు ప్రత్యేకత ..**



**అక్షరవిజేత,భీమవరం:**

ఆవు ఎత్తు సుమారు 1.5 నుంచి 3 అడుగుల మధ్య ఉంటుంది. భీమవరం గునుపూడిలోని పురోహితులు వేలూరి రామకృష్ణ గోశాలలో నందిని అనే అవుకు ఒక్క అడుగుతోనే పుంగనూరు గిత్త దూడ పుట్టింది. ఒక్క అడుగు ఎత్తుతో చూడముచ్చటగా కనిపిస్తుంది. పుంగనూరు ఆవులు మామూలు ఆవు దూడల సైజులో ఉన్నప్పటికీ కాళ్లు పొట్టిగా ఎత్తు 70 నుంచి 90 సెంటీమీటర్లు ఉంటాయి. పుంగనూరు దూడను జిల్లా పశు వైద్యాధికారి కే మురళీకృష్ణ పరిశీలించి టీకాలు వేశారు. ప్రపంచంలోనే అతి చిన్న ఆవు పుంగనూరు ఆవు గుర్తింపు పొందింది. వీటి పాలు పిల్లల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వేలూరి మణితేజ వారి కుటుంబ సభ్యులు, కారింకి రమేష్, లోకం సోమేశ్వరావు పాల్గొన్నారు.,

# అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని హామీ

- సిపిఐ చేపట్టిన రిలే నిరాహార దీక్షలను విరమించిన బద్వేల్ తాసిల్దార్
- సి.కొత్తపల్లి గ్రామపొలంలో సీపీఐ ఆధ్వర్యంలో జీవిస్తున్న ప్రతి ఒక్కనిరుపేదకు న్యాయం చేస్తాం:బద్వేల్ తాసిల్దార్ ఉదయభాస్కర్ రాజు
- నివాసం ఉన్నవారు ఆధార్ రేషన్ కార్డ్ తోపాటు దరఖాస్తు చేసుకోండి పరిశీలించి పట్టాలు ఇస్తాం: బద్వేల్ ఎమ్మార్వో







**అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో :**

గత కొంతకాలంగా బద్వేల్ మండలం సి కొత్తపల్లి గ్రామ పొలంలో నివసిస్తున్న నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని మౌలిక సౌకర్యాలు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 12 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలను బద్వేల్ ఆర్ డి ఓ గారి ఆదేశాల మేరకు తాసిల్దార్ ఉదయభాస్కర్ రాజు దీక్షా శిబిరాన్ని సందర్శించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇక్కడే ఇంటి పట్టా మంజూరు చేస్తామని ఈ భూమి సరిపోకపోతే ఈ చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోనైనా మీకు ఇంటి పట్టాలు ఇస్తామని పక్కా భవనాల కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతామని అర్హులుగా ఉండాలని ఆయన తెలిపారు మంగళవారం సి కొత్తపల్లి పేదలు చేస్తున్న దీక్షల శిబిరాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర సందర్శించి మనము చేస్తున్నటువంటి పోరాటానికి రెవిన్యూ అధికారులు స్పందించడం అభినందనీయ విషయమని అయితే రాబోవు రోజులలో మన యొక్క సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు పోరాట మార్గాన్ని అనుసరించే ముందుకు పోవాలని పేదల పక్షాన నిలబడి న్యాయం చేస్తామని నిర్దిష్ట హామీ ఇచ్చినటువంటి బద్వేల్ ఆర్డిఓ ఎమ్మార్వోలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ బద్వేల్ పట్టణ కార్యదర్శి బాలు రూరల్ కార్యదర్శి ఇమ్మానియేల్ జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరునాగరాజు కమిటీ సభ్యులు రామ సుబ్బారెడ్డి నరసయ్య రవి సుధాకర్ మల్లేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీగా రాజశేఖర్ విజయం మండలంలో తెలుగు తమ్ముళ్లు విజయోత్సవ ర్యాలీ



**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖర్ విజయం సాధించడం పట్ల కాకినాడ జిల్లా, కోటనందూరు మండలంలో విజయోత్సవ ర్యాలీ జరిగినది. ప్రముఖ వ్యాపారవేత్త తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు వెలగా వెంకట కృష్ణారావు పిలుపుమేరకు మండలంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఈ విజయోత్సవ ర్యాలీలో పాల్గొని స్వీట్లు పంచుకొని విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, తుని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే యనమల దివ్య నాయకత్వంలో తుని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి పెద్ద ఎత్తున కృషి చేశారని, కోటనందూరు మండలంలో 77% పోలింగ్ అయితే రాజశేఖర్ గెలుపు కూడా 77 వేల ఓట్లతో విజయం సాధించడం చాలా ఆనందమని తెలియజేశారు. ఎమ్మెల్సీ గా గెలిచిన రాజశేఖర్ కి అభినందనలు తెలియజేశారు. ఓట్లు వేసి గెలిపించిన పట్టబద్రులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దంతులూరి చిరంజీవి రాజు, అంకంరెడ్డి రమేష్, పెనుముచ్చు నాగేశ్వరరావు, బోడపాటి సత్యనారాయణ వాసం నాగేశ్వరరావు, సామినీడి కృష్ణార్జునుడు, బైలపూడి శ్రీరామ్మూర్తి, ఎర్ర సత్యనారాయణ, అంకారెడ్డి వెంకటేష్, రుత్తల సీతయ్య, పెద్ద ఎత్తున కార్యకర్తలు, కుటమి పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ రహిత సమాజంపై ఉద్యమించాలి





**అక్షరవిజేత,భీమవరం :**

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం జరిగిందని, వాడితే కఠిన చర్యలు తప్పవని, విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని కేజీఆర్ఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా ఎం రాఘవ అన్నారు. భీమవరం కేజీఆర్ఎల్ ఫార్మసీ కళాశాలలో భీమవరం పురపాలక సంఘం, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాఘవ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజంపై ఉద్యమించాలని అన్నారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నెలరోజులుగా పట్టణంలోని ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో పూర్తిగా అవగాహన కల్పిస్తున్నామని, గుడ్డ సంచులనే వినియోగించాలని అన్నారు. ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలతో పాటు జరిమానాలు తప్పవని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులకు గుడ్డ సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, వైస్ ప్రిన్సిపాల్ నిర్మల

ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ లక్ష్మి తులసి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా వివిధ సబ్సిడీ రుణాల మంజూరుకు

# లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాలను సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ







**అక్షరవిజేత,భీమవరం:**

మంగళవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆయా కార్పొరేషన్ల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులను గుర్తించి నియోజకవర్గాల వారీగా జాబితాలను సిద్ధం చేయాలన్నారు. రుణాలు అన్ని మార్చి 31లోపు గ్రౌండింగ్ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ వర్గాల మహిళలకు ఉన్నతి పథకం కింద బ్యాంకు కన్సట్ లేకుండా 120 యూనిట్లు మంజూరుకు రూ.3.60 కోట్లు, వీటితో పాసింజర్ ఆటోలను కొనుగోలు చేయవచ్చు అన్నారు. ఎస్సీ జనరల్ కేటగిరీలో 714 యూనిట్లు కొనుగోలుకు రూ.24.39 కోట్లు మంజూరు చేయగా, సరుకులు రవాణా వాహనాలు కొనుగోలకు ఒక్కొక్క యూనిట్ కు రూ.3 లక్షల వరకు మంజూరు చేయవచ్చని, టైప్-1 కేటగిరిలో 50% సబ్సిడీ, టైప్ -2 కేటగిరిలో 40 శాతం సబ్సిడీ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు యూనిట్లు నెలకొల్పేందుకు 60 శాతం సబ్సిడీ, ఐ ఎస్ బి యూనిట్లకు టైప్-1 60 శాతం, టైపు-2 లకు 40 శాతంసబ్సిడీ, వ్యవసాయ పరికరాలు కొను గోలుకు 50 శాతం సబ్సిడీ పై రుణాలను మంజూరు చేయ డం జరుగుతుందన్నారు.బీసీ కార్పొరేషన్లి ద్వారా బీసీ వర్గాలకు స్వయం ఉపాధి సోపానం క్రింద 1,901 యూనిట్లను నెలకొల్పేందుకు రూపాయలు రూ.36.50 కోట్లు మంజూరు చేయగా, రూ.2 లక్షల రుణానికి రూ.75 వేలు లేదా 50 శాతం సబ్సిడీ ఏది తక్కువ అయితే అది, రూ.3 లక్షల రుణాలకు రూ.1.25 లక్షలు లేదా 50% సబ్సిడీ ఏది తక్కువ అయితే అది, రూ.5 లక్షల రుణాలకు రూ.2 లక్షలు లేదా 50% సబ్సిడీ తో రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 39 జనరిక్ మెడికల్ షాపులు నెలకొల్పేందుకు రూ.3.12 కోట్లు మంజూరు చేయగా, ఒక్కొక్క యూనిట్ కు 50 శాతం సబ్సిడీని అందజే య డం జరుగుతుందన్నారు.ఈ డబ్ల్యూ ఎస్ వర్గాలకు స్వయం ఉపాధి సోపానం కింద 215 యూనిట్లు నెలకొల్పేందుకు రూ.4.30 కోట్లు మంజూరు చేయగా, ప్రతి యూనిట్ కు 50 శాతం సబ్సిడీ అందించడం జరుగుతుం దన్నారు.అలాగే 35 జనరిక్ మెడికల్ షాపులు నెలకొల్పేం దుకు



రూ.2.28 కోట్లు మంజూ రు చేయగా, ఒక్కొక్క యూని ట్ కు 50 శాతం సబ్సిడీని అందజేయడం జరుగుతుం దన్నారు.కాపు కార్పొరేషన్ ద్వారా చంద్రన్న సోపానం క్రింద 694 యూనిట్లు నెలకొల్పేందు కు రూ.23.31 కోట్లు అంజూరు చేయగా, ఒక్కొక్క యూనిట్ కు 50 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.చిన్న, మధ్య తరహా పరిశ్రమలు 10 యూనిట్లు నెలకొల్పేందుకు రూ.25 కోట్లు మంజూరు కాగా, వీటిని మూడు నుండి ఐదు మంది సభ్యులు కలిగిన గ్రూపులకు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క యూనిట్ కు రూ.25 లక్షలు మంజూరు చేయడం జరుగుతుందని, దీనిలో 40 శాతం సబ్సిడీ, 40 శాతం టర్మ్ లోన్, 20 శాతం లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.రుణాల మంజూరు కు దరఖాస్తులను ఆన్లైన్ లో సమర్పించాల్సి ఉంటుందని, త్వరలో వెబ్సైట్ ఓపెన్ అవుతుందని, " %ఖుజూశీఎఎఎం% " వెబ్ సైట్ నందు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. లబ్ధిదారులను ఎంపిక పూర్తి చేసిన అనంతరం బ్యాంకులకు సమర్పించిన లబ్ధిదారుల జాబితా ఆధారంగా బ్యాంకర్లు పరిశీలన చేసి నూరు శాతం రుణాలు గ్రౌండింగ్ అయ్యేలా సహకరించాలని సూచించారు. ఎస్సీ, బిసి కార్పొరేషన్ రుణాల మంజూరు నిధులలో సుమారు 40 నుండి 60 శాతం నిధులను సబ్సిడీపై వ్యవ సాయ పనిముట్లు అందజేసేం దుకు కేటాయించి, లబ్ధిదారుల ను గుర్తించి రుణాల మంజూ రుకు చర్యలు తీసుకో వాలని సూచించారు.ఈ సమావేశంలో బి సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్.పుష్పలత, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జయప్రకాష్, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.కె.మురళీకృష్ణ, జిల్లా ట్రైబుల్ వెల్ఫేర్ అధికారి డి.పుష్ప రాణి, ఎల్ డి ఎం ఎ.నాగేంద్ర ప్రసాద్, డి వై ఆర్ హెచ్ ఎం.వెంకన్న బాబు, అగ్రికల్చర్ ఏవో టెక్నికల్ రమేష్ నాయుడు, బ్యాంకర్స్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వైయస్ఆర్ సీపీ ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డిని కలిసిన వైయస్ఆర్ సీపీ నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ బాలఅంకయ్య



**అక్షరవిజేత ఆత్మకూరు**

మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ని వారినివాసం లో కలిసి ఆత్మకూరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గా తిరిగి తనని ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన బాల అంకయ్య ఈకార్యక్రమంలో బట్రెడ్డి నాగేందర్ రెడ్డి సయ్యద్ అన్సర్ షేక్ నాయబ్ పఠాన్ గౌస్ బాషా షేక్ సద్దాం మునగంటి మురళి శ్రీనివాసులు సుధీర్ ఉన్నారు

## ఆర్టీసీ బస్టాండ్ లోని హెూటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ పీ.శ్రీ హరి బాబు







**అక్షర విజేత చిలకలూరిపేట**

స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న టిఫిన్ హెూటల్ ను మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు మంగళవారం నాడు ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా హెూటల్ నిర్వాహకులకు కమిషనర్ పలు సూచనలు చేశారు ఆహార పదార్థాలను శుభ్రంగా ఉండేటట్టు చూసుకోవాలనీ హెచ్చరించారు కాలం చెల్లిన ఆహార పదార్థాలు ఎప్పటికప్పుడు బయట పడేయాలని సూచనలు చేశారు. అనంతరం పట్టణంలో పారిశుధ్య పనులను తనిఖీ చేపట్టారు.

## ఆలపాటి గెలుపు ప్రజా విజయం : మాజీమంత్రి ప్రత్తిపాటి.

**రాజేంద్రప్రసాద్ విజయం కూటమిప్రభుత్వంపై ప్రజలకున్న నమ్మకం, విశ్వాసానికి నిదర్శనం : ప్రత్తిపాటి.**
**బ్యాలెట్ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధించడం, పట్టభద్రులు తమ ప్రభుత్వాన్ని ఆదరించడం శుభపరిణామం : పుల్లారావు.**

**అక్షర విజేత చిలకలూరిపేట**

"కూటమిప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకం, విశ్వాసం తగ్గలేదని చెప్పడానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే నిదర్శనం. పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి కృష్ణా-గుంటూరు అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం సాధించడం సంతోషంగా ఉంది. 82వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో ఆలపాటికి పట్టభద్రులు పట్టం కట్టడం.. ప్రభుత్వంపై వారికున్న అచంచల నమ్మకాన్ని తెలియచేస్తోంది.పెద్దల సభలో ఆలపాటి ప్రజాసమస్యల పరిష్కారానికి తగిన కృషి చేస్తాడని నమ్ముతున్నాం. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కూటమి బలపరిచిన శ్రీని వాసు లు నాయుడు విజయం సాధించారు. ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్ర అభ్యర్థిగా గెలి చిన రాజశేఖర్ కు అభినందనలు. బ్యాలెట్ ఓటింగ్ లోనూ కూటమి అభ్యర్థులే విజయం సాధించ డం, పట్టభద్రులు తమ ప్రభుత్వాన్ని ఎంతగానో ఆదరించడం శుభపరిణామం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.



# ఈవీఎం అయినా...బ్యాలెట్ అయినా గెలుపు కూటమిదే

- 9 నెలల్లో అధికారం, 9 నెలల్లో సంక్షేమం, అభివృద్ధి చేసి చూపించడం టీడీపీకే సాధ్యం
- ఈ విజయం ఒక చరిత్ర, ఇంతటి విజయాన్ని అందించిన గ్రాడ్యుయేట్లకు ధన్యవాదాలు
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని నిలిపే దమ్ము, ధైర్యం కూడా వైసీపీకి లేవు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సంబరాల్లో మంత్రి లోకేష్







**అక్షర విజేత అమరావతి....!**

ఈవీఎం అయినా.. బ్యాలెట్ అయినా గెలుపు కూటమిదే అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఘన విజయం నేపథ్యంలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సంబరాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. 9 నెలల్లో అధికారంలోకి రావడమైనా, 9 నెలల్లో సంక్షేమం, అభివృద్ధి చేసి చూపించినా ఒక్క టీడీపీకే సాధ్యం. 9 నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత విశ్వ విఖ్యాత స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారిది. 9 నెలల్లో రాష్ట్రానికి అభివృద్ధి, సంక్షేమమేంటో చేసి చూపించిన పేదల నాయకుడు, మన ప్రియతమ నాయకుడు మన చంద్రన్న గారు. వేదికపై ఉన్న పెద్దలందరికీ నమస్కారాలు. ఈ విజయం ఒక చరిత్ర. పార్టీ ఆవిర్భావం తర్వాత మొదటి సారి ఐదుకు ఐదు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలకు గాను ఐదు ఎమ్మెల్సీలు టీడీపీ కైవసం చేసుకుంది. గౌరవ అధ్యక్షుల వారితో చర్చించినప్పుడు గెలుపు కాదు.. భారీ మెజార్టీతో గెలిస్తేనే అదొక గెలుపని ఆనాడు చెప్పడం జరిగింది. కృష్ణా గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా 82వేల ఓట్ల మెజార్టీతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు గెలిచారు. తూర్పు – పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా 77,500 ఓట్ల భారీ మెజారిటీతో రాజశేఖర్ గారు విజయం సాధించారు. కౌన్సిల్ లో పులుల్లా మన ఎమ్మెల్సీలు పనిచేస్తున్నారు. మరో ఇద్దరు నాయకులు కౌన్సిల్ కు రాబోతుండటం చాలా ఆనందంగా ఉంది. ఇంతటి విజయాన్ని అందించిన గ్రాడ్యుయేట్లకు, గెలుపు కోసం పనిచేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, జోనల్ కోఆర్డినేటర్లు, ప్రత్యేకంగా నాకు ప్రాణ సమానమైన కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు.

**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని నిలిపే దమ్ము, ధైర్యం కూడా వైసీపీకి లేవు**

ప్రజలు కొట్టిన దెబ్బకి పులివెందుల ఎమ్మెల్యే ఇంకా కోలుకోలేదు. ఆయనకు కొత్త పేరు పెట్టా. ఆయన ఒక రోజు ఎమ్మెల్యే. అసెంబ్లీ సమావేశాలు పెడితే ఒక్క రోజు మాత్రమే వస్తారు. ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వకపోయినా అసెంబ్లీకి ఒక రోజు వచ్చి ప్రతిపక్ష హోదా కావాలని అడిగి బెంగుళూరు పారిపోతారు. అందుకే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని పోటీకి పెడితే డిపాజిట్ రాదని, అందుకే అభ్యర్థిని నిలిపే దమ్ము, ధైర్యం లేక వెనక్కి వెళ్లారు. 2023 లో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు గుర్తున్నాయా? అప్పుడు జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు గేమ్ ఛేంజర్ గా మారాయి. ఆ ఎన్నికలతో రాష్ట్ర ముఖ చిత్రం మారిపోయింది. పార్టీ ఆవిర్భావం తర్వాత మొదటిసారి 8 నెలల ముందే మనం అభ్యర్థులను ప్రకటించుకున్నాం. పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా రామ్ గోపాల్ రెడ్డి గారు, తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా శ్రీకాంత్ కంచర్ల గారు, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా వేపాడ చిరంజీవి రావు గారు... ఆ రోజు ఘన విజయం సాధించారు. ఆ ఎన్నికల దెబ్బకే వైసీపీకి దిమ్మతిరిగింది. ఆ రోజు నుంచే సీన్ రివర్స్ అయింది. కట్ చేస్తే 164 సీట్లతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ఓ వైపు మోడీ మేనియా, మరోవైపు బాబు గారి బ్రాండ్, ఇంకోవైపు నాకు అన్న సమానులైన పవనన్న పవర్ దెబ్బకు వైకాపాకు దిమ్మతిరిగి దుకాణం బంద్ అయింది.

**దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది టీడీపీ**

అసలు దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్. వైసీపీ ఐదేళ్లలో చేయని సంక్షేమం మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి 9 నెలల్లో చేసి చూపించాం. చాలీచాలని రూ.200 పెన్షన్ ను ఐదురెట్లు చేసి వెయ్యి రూపాయలకు పెంచిన ఘనత చంద్రబాబు గారిది. వెయ్యిని రూ. 2000 చేసింది కూడా చంద్రబాబు గారే. ఇప్పుడు రూ.3000 పెన్షన్ ను రూ.4000 చేసిన ఘనత మన నాయకుడు చంద్రబాబు గారిది. దివ్యాంగుల పెన్షన్ రూ.3000 నుండి రూ.6000 చేశారు. పూర్తిగా మంచానికి పరిమితం అయిన వారికి ప్రతినెల రూ.15,000 పెన్షన్ ఇస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెన్షన్ ఇవ్వడం లేదు. 198 అన్నా క్యాంటీన్లు తిరిగి ప్రారంభించాం. దీపం పథకం కింద ఇప్పటికే కోటి సిలిండర్లు ఉచితంగా ఇచ్చాం. వచ్చే మే లో ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇవ్వబోతున్నాం. చదువుకునే ప్రతి బిడ్డకు రూ.15 వేలు ఇవ్వబోతున్నాం. మే లో అన్నదాత సుఖీభవ రూ.20 వేలు ఆర్థిక సాయం అందిస్తాం.

**ఈ గెలుపు యువతది**

20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తాం అని దేశంలో ఏ పార్టీ చేయని విధంగా మ్యానిఫెస్టోలో పెట్టిన దమ్మున్న పార్టీ టీడీపీ. ఈ గ్రాడ్యుయేట్ గెలుపు యువతది. మాపై బాధ్యత పెంచారు. పద్ధతి ప్రకారం డీఎస్సీ నిర్వహిస్తాం, జాబ్ కేలండర్ కూడా విడుదల చేస్తాం. ఈ నెలలోనే 16,347 టీచర్ పోస్టులు కల్పిస్తూ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తున్నాం. రూ.6,78,345 కోట్ల పెట్టుబడులు, 4,28,705 ఉద్యోగాలు రాబోతున్నాయి. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ, ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్, ఎన్ హెచ్పీసీ, ఏపీ జెన్ కో, బీపీసీఎల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్, టీసీఎస్, ఎస్ఏఈఎల్ సోలార్, టాటా పవర్.. ఇలా అనేక కంపెనీలు వస్తున్నాయి. గత ప్రభుత్వం తీసుకున్న ఎన్నో చెత్త నిర్ణయాల వలన ప్రజలు ఇబ్బందులు పడ్డారు వాటిని రద్దు చేశాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. చెత్త పన్ను, మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు చేశాం.

**విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం**

కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటున్నాం. అమరావతి పనులు ఈ నెలలో ప్రారంభిస్తున్నాం. కేంద్రం రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం అందించింది. పోలవరం పనులు ప్రారంభం అయ్యాయి. నిర్వాసితులకు వెయ్యి కోట్లు మన ప్రభుత్వం అందజేసింది. కేంద్రం రూ.12,157 వేల కోట్ల ఆర్థిక సాయం అందించింది. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం. కేంద్రం రూ.13 వేల కోట్ల సాయం అందించింది. విశాఖ రైల్వే జోన్ కూడా మనం సాధించుకున్నాం. రోడ్లపై గుంతలు కూడా పూడ్చిన ఘనత మన ప్రభుత్వానిది.

**ఈ నెలలోనే అన్ని పదవుల భర్తీ**

దేశంలో ఏ పార్టీకి లేని బలం మనకు ఉంది. కార్యకర్తలే టీడీపీకి బలం, బలగం. మంచి చేస్తే గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటారు. ఎవరైనా చెడు చేస్తే చీల్చి చెండాడతారు. ఒక పద్ధతి ప్రకారం నామినేటెడ్ పదవులు అన్ని భర్తీ చేస్తున్నాం. గౌరవ జాతీయ అధ్యక్షుల వారి ఆదేశాల మేరకు ఈ నెలలోనే అన్ని పదవులు భర్తీ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దేశంలో ఏ పార్టీ చేయని విధంగా కోటి సభ్యత్వాలతో రికార్డులు బద్దలుకొట్టాం. కార్యకర్తల ప్రమాద బీమాను రూ.5 లక్షలకు పెంచాం. నేను టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అయిన తర్వాత కార్యకర్తల సంక్షేమం కోసం దాదాపు రూ.130 కోట్లు ఖర్చుచేశాం.

**చట్టాన్ని ఉల్లంఘించిన వారెవరినీ వదిలిపెట్టం**

ఈ రోజు నేను ఎక్కడికి వెళ్లినా రెడ్ బుక్ గురించి అడుగుతున్నారు. రెడ్ బుక్ తన పని తాను చేసుకుంటూ వెళ్తోంది. చట్టాన్ని ఉల్లంఘించి కార్యకర్తలు, ప్రజల్ని ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టం. ఆ ప్రక్రియ ప్రారంభం అయింది. అంతేగాని ఎవరినో వదిలిపెడతామనే అనుమానాలు వద్దు. ఈ విజయానికి సహకరించిన బీజేపీ కార్యకర్తలకు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అహర్నిశలు నాతో కోఆర్డినేట్ చేయడంతో పాటు గ్రామస్థాయి నుంచి కలిసికట్టుగా పనిచేసిన జనసైనికులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు పట్టభద్రుల కలల సాకానికి నాంది

**కూటమి ప్రభుత్వ పథకాల అమలుపై విద్యావంతుల సుస్పష్టమైన తీర్పు**
**జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

**అక్షర విజేత చిలకలూరిపేట**



ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం పట్టభద్రుల కలల సాకారానికి నాంది అని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ కూటమిలో రాజకీయ నాయకుల మధ్య సమన్వయం.. వ్యూహాత్మక ఎత్తుగడలు.. ప్రచార సరళి.. ప్రభుత్వంపై పట్టభద్రుల్లో ఉన్న సానుకూలత.. కూటమి అభ్యర్థి అలపాటి విజయానికి దారితీశాయని విశ్లేషించారు.

**రాష్ట్రప్రగతి, అభివృద్ధికి ఓటు వేశారు**

ప్రభుత్వంపై నమ్మకంతో ఉద్యోగులు మద్దతుగా నిలిచారని బాలాజి చెప్పారు. కూటమి 9 నెలల పాలనను సైతం బేరీజు వేసుకున్న పట్టభద్రులు అధికారపక్షంవైపు మొగ్గు చూపారని, కూటమి వచ్చినప్పట్నుంచి చేపట్టిన కార్యక్రమాలు ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుకు బాటలు వేశాయని వెల్లడించారు. ఉన్నత విద్యావంతుల గెలుపు ద్వారానే నిరుద్యోగ యువత కలలు సాకారమౌతాయన్న బలమైన నమ్మకంతోనే అన్ని వర్గాల ప్రజలు ఆదరించారని, మద్దతుగా నిలిచారని వివరించారు. రాష్ట్రప్రగతి, అభివృద్ధికి ఓటు వేయాలని పట్టభద్రులు ఓటు వేశారని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తరువాత జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి పూర్తి స్థాయిలో వెల్లడైన సంతృప్తి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రస్ఫుటమైందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధిలో 20 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లారని, ఏటా జాబ్‌కార్డు విడుదల చేస్తానని, మెగా డీఎ స్సీ తీస్తామని యువతను మోసం చేశారన్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పులు, ఉన్నత విద్యను గాడిన పెట్టేందుకు వీసీల నియామకం తదితర అంశాలు ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి బాటలు వేశాయని పేర్కొన్నారు.

## శ్రీ మఠంలో నాలుగవ రోజు. శ్రీ గురుసార్వభౌమ దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక భజన నిర్వహించారు



**అక్షర విజేత మంత్రాలయం**

మంత్రాలయం కేంద్రంలో శ్రీ రాఘవేంద్ర స్వామి శ్రీ మఠం నందు దేశవ్యాప్తంగా ఉన్న భజనమండలికి చెందిన దాదాపు 2,000 మంది సభ్యులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.అనంతరం హెచ్.హెచ్.శ్రీ స్వామీజీ శ్రీ న్యాయసుధా పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వ్యాసరాజ మఠం హెచ్.హెచ్. శ్రీ విద్యా విజయతీర్థులు కూడా ఉన్నారు. పరీక్షానంతరం, బళ్లారి పార్లమెంటు సభ్యుడు శ్రీ ఇ.తుకారాం మరియు బెంగళూరులోని పూర్ణ ప్రజ్ఞా విద్యాపీఠానికి చెందిన శ్రీ విద్వాన్ యు. కేశవాచార్యులు వారి కృషికి గుర్తింపుగా హెచ్.హెచ్.శ్రీ స్వామీజీ సత్కరించారు..



## హనుమపురం గ్రామ ప్రజలు మంత్రాలయం ఎస్సై శివాంజలికి సన్మానం



**అక్షర విజేత మంత్రాలయం**

పెద్దకడబూరు మండలం హనుమాపురం గ్రామానికి చెందిన ప్రజలు మంగళవారం మంత్రాలయం పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఎస్ఐ శివాంజల్ కి శాలువ,పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం పెద్దకడబూరు మండలం హనుమాపురం గ్రామ ప్రజలు ఈరన్న ,వెంకటేశు,వీరేశ్, ఉసేని ,బంగారయ్య నరసింహులు మాట్లాడుతూ పెద్దకడుబూరు మండలంలో గతంలో ఎస్సైగా పనిచేస్తున్నప్పుడు ఎస్సై శివాంజల్ గ్రామ ప్రజలకు ఎంతో సేవలు చేశారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. మంత్రాలయంలో విధులు నిర్వహిస్తున్నాడని తెలిసి ఆయన ను ఒకసారి పలకరించి సన్మానించడం జరిగిందని వారు తెలిపారు. పెద్దకడుబూరు మండలంలోని గ్రామాల ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనివని వారు పేర్కొన్నారు.